
శనివారం 12 అక్టోబర్ 2024

https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



## ప్రజలు గెలవాలి

కొత్త వెలుగులు రావాలి
సీఎం చంద్రబాబు
దసరా శుభాకాంక్షలు

2

## కొత్తగా 108 రీచ్‌లు



- ఇసుక సరఫరాను పెంచేందుకు సర్కారు నిర్ణయం
- 16 నుంచి అందుబాటులోకి తేవాలన్న సీఎం
- గనులు, భూగర్భ శాఖపై సచివాలయంలో సమీక్ష

2 లో



## మహిళలే.. మహా శక్తిమంతులు!

- నిద్రాణమైవున్న శక్తిని తట్టిలేపండి
- ఆడబిడ్డల విజయాలు ఎందరికో ఆదర్శం
- సర్పంచ్ నుంచి రాష్ట్రపతి వరకూ మహిళలే
- మహిళాశక్తికి దార్శనికుడు అన్న ఎన్టీఆర్..
- ఆ దార్శనికతను ముందుకు తీసుకెళ్లింది చంద్రబాబు
- హెరిటేజ్ బాధ్యతలిచ్చినపుడు.. నేనూ భయపడ్డా
- చంద్రబాబు ప్రోత్సాహంతో నా శక్తి నేను గ్రహించా
- కూలికెళ్లే ప్రతి మహిళా నాకు ఆదర్శమూర్తే..
- మహిళా శక్తికి నిదర్శనమే మన దసరా పండుగ
- సంస్కృతీ, సంప్రదాయానికీ ప్రతీకే.. పండుగలు
- రాష్ట్ర ప్రజలందరికీ విజయాలు కలగాలి...
- రాష్ట్రానికి అమ్మవారి ఆశీస్సులు ఉంటాయి...
- శక్తి-విజయోత్సవంలో భువనమ్మ ఆకాంక్ష
- రాష్ట్ర ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు
- ఘనంగా సాగిన శక్తి-విజయోత్సవం

3 లో


కష్టాలు, కన్నీళ్లను అధిగమించి విజయాలు సాధించగల శక్తి ప్రతి మహిళలో ఉంది. ఆ శక్తిని మనంతట మనం గ్రహించగలిగితే విజయాలకు ఢోకా ఉండదు. వర్తమాన సాంకేతిక యుగంలో ఆడబిడ్డల విజయాలు ఆదర్శప్రాయం. మహిళలు అంతరిక్షానికి వెళ్తున్నారు. యుద్ధ విమానాలు నడుపుతున్నారు. సైంటిస్టులవుతున్నారు. ప్రజా నాయకులుగా పాలనా సామర్థ్యం చూపుతున్నారు. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్యమైన భారత్‌లో సర్పంచ్ నుంచి రాష్ట్రపతి వరకూ మహిళే. ప్రభుత్వ, వ్యాపార రంగాల్లో మహిళలు సాధిస్తున్న విజయాలే సమాజాన్ని ముందుకు తీసుకెళ్తున్నాయంటే అతిశయోక్తి కాదు.

- నారా భువనేశ్వరి, ముఖ్యమంత్రి సతీమణి

## నాలుగు నెలల్లోనే 120కి పైగా పనులు చేసిన మంచి ప్రభుత్వం

పూటకో అబద్ధం...
రోజుకో కుట్ర చేస్తున్న జగన్ ముఠా

8



ఆ కుటుంబం గుండెల నిండా

## పసుపు జెండా..!

- ఐదేళ్లు వైసీపీ దాష్టీకాలపై పోరాటం
- టీడీపీ ఫ్యామిలీకి అండగా నిలిచిన మంత్రి లోకేష్



- వివరాలు 2 లో..

టీసీఎస్‌ను ఆయనే తీసుకొచ్చినట్లు..

## జగన్‌కు ఆత్మ చెప్పిందేమో!

మంత్రి లోకేష్ ఎద్దేవా

- జగన్‌రెడ్డి తరిమేసిన పరిశ్రమలను మళ్లీ తీసుకువస్తాం
- అభివృద్ధి వికేంద్రీకరణకు కట్టుబడి ఉన్నాం
- ఫేక్ ప్రచారంపై కఠిన చర్యలు
- జగన్ ప్రజల్లోకి వెళ్తానంటే మేం అడ్డుకోం
- కొలనుకొండలో సింహా కియా షోరూమ్‌ను ప్రారంభించిన మంత్రి లోకేష్



- వివరాలు 5 లో..

## ప్రజాదర్బార్ వినతుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

- సిబ్బందితో పక్షానికోసారి ప్రత్యేకంగా మంత్రి లోకేష్ భేటీ
- వచ్చిన సమస్యలు, పరిష్కారంపై వివరాలు తెలుసుకుంటున్న మంత్రి
- పరిష్కారం కోసం స్వయంగా మంత్రులతో మాట్లాడుతున్న వైనం
- 41వ రోజు నారా లోకేష్ "ప్రజాదర్బార్" లో ప్రజల విన్నపాలు
- అండగా ఉంటానని మంత్రి హామీ

6



## ప్రతి పేదకూ ఇల్లు

- ఐదేళ్లలో శాశ్వత గృహ వసతికి ప్రణాళిక
- గృహనిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి



- వివరాలు 9 లో..

# కొత్తగా 108 రీచ్‌లు


- ఇసుక సరఫరాను పెంచేందుకు సర్కారు నిర్ణయం
- 16నుంచి అందుబాటులోకి తేవాలన్న సీఎం చంద్రబాబు
- గనులు, భూగర్భ శాఖపై సచివాలయంలో సమీక్ష



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో డిమాండ్‌కు తగ్గస్థాయిలో ఇసుక సరఫరా ఉండేలా చూడాలని.. ఈ విషయంలో క్షేత్రస్థాయిలో సమస్యలు పరిష్కరించి వినియోగదారులకు ఇబ్బందులు తొలగించాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. మైనింగ్ శాఖపై సచివాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. అక్టోబర్ 16నుంచి రాష్ట్రంలో ఇసుక సరఫరా కోసం 70 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన 108 కొత్త రీచ్‌లు అందుబాటులో వస్తాయని సమీక్షలో అధికారులు వివరించారు. ఈ రీచ్‌ల ద్వారా రోజూ 80వేల మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులోకి వస్తుందన్నారు. ప్రస్తుతం ప్రతిరోజూ సుమారు 30వేల మెట్రిక్ టన్నుల ఇసుక సరఫరా జరుగుతోందని... కొత్తగా అందుబాటులోకి వచ్చే రీచ్‌లతో అదనంగా 80 వేల మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులోకి వస్తుందన్నారు. ఇసుక బుకింగ్ సౌలభ్యాన్ని మెరుగుపరచడానికి ఆన్‌లైన్ పోర్టల్‌తో పాటు రీచ్‌ల వద్ద నేరుగా బుకింగ్ చేసుకునే అవకాశం కల్పించాలని సీఎం అధికారులకు సూచించారు. తద్వారా ఆన్‌లైన్ పోర్టల్ నుండి బుక్ చేసుకోలేని వారు నేరుగా ఇసుక రీచ్‌కు వెళ్లొచ్చని సీఎం చంద్రబాబు సూచించారు. ఇసుక రీచ్‌లను జిల్లాస్థాయి శాండ్ కమిటీ ఎంపిక చేసిన ప్రైవేట్ ఏజెన్సీలు నిర్వహిస్తాయని ముఖ్యమంత్రికి వివరించారు. ఈ ఏజెన్సీలను జిల్లాస్థాయి శాండ్ కమిటీ టెండర్ల ప్రక్రియ ద్వారా ఎంపిక చేస్తుందన్నారు. ర్యాంప్‌ల ఏర్పాటు, రీచ్‌ల నిర్వహణ వ్యవహారాలు వీరు చూస్తారని అధికారులు వివరించారు. ఇసుక రీచ్‌లోని ఇసుక స్టాక్ పాయింట్‌ను 24 గంటలూ ఆపరేట్ చేయడానికి వారిని అనుమతిస్తామని, తద్వారా నిరంతర సరఫరాను కొనసాగించవచ్చని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. అయితే రీచ్ పాయింట్ వద్ద ఇసుక సరఫరా రేటు డీఎల్ఎస్‌సీ నిర్ణయించినట్లుగా ఉండాలని సీఎం సూచించారు. పట్టా భూముల్లో ఇసుక తవ్వకాలను త్వరితగతిన అనుమతించడం ద్వారా మార్కెట్‌లో ఇసుక లభ్యత పెంచబోతున్నట్లు అధికారులు వివరించారు. అయితే ఎక్కడా అక్రమాలకు తావులేకుండా చూడాల్సిన అవసరం ఉందని... దీని నిరంతర నిఘాతోపాటు నిత్యం పర్యవేక్షణ చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఇసుక లభ్యత, రవాణా ఖర్చులు, ఆపరేషన్ ఖర్చులు మొదలైన వాటిగురించి ప్రజలకు ఎప్పటికప్పుడు వాస్తవ సమాచారాన్ని పంపాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. చెకింగ్, జీపీఎస్ ట్రాకింగ్, ఆడిట్‌ల ద్వారా బ్లాక్ మార్కెటింగ్ జరగకుండా చూడాలని సీఎం ఆదేశించారు. డెలివరీలను వేగవంతం చేయడానికి మరిన్ని వాహనాలను అందుబాటులోకి తెచ్చుకోవాలని సీఎం సూచించారు. ఇసుక నిత్యావసరంగా భావించి సరఫరాకు ఉన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. ఇసుక రవాణా ధరలు క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు. రాబోయే రోజుల్లో ఇసుక రీచ్‌ల సంఖ్యను పెంచేందుకు ప్రైవేట్ వ్యక్తులు కూడా మైనింగ్ డిపార్ట్‌మెంట్ నుండి అనుమతితో తవ్వకాలు ప్రారంభిస్తారని అధికారులు తెలిపారు. అయితే ప్రైవేట్ వ్యక్తుల కోసం అనుమతించబడిన ఈ కొత్త ప్రైవేట్ ఇసుక రీచ్‌లలో కూడా డీఎల్ఎస్‌సీ నిర్ణయించిన ధరకే ఇసుకను సరఫరా చేయాల్సి ఉంటుందని సీఎం స్పష్టం చేశారు. ఇసుక విషయంలో ప్రజలనుంచి పూర్తిస్థాయిలో సానుకూల స్పందన వచ్చేలా అధికారుల చర్యలు ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.

## మనం గెలవాలి.. కొత్త వెలుగులు రావాలి

ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



అమరావతి (చైతన్య రథం): 'దేశ, విదేశాల్లోని తెలుగు ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు. ప్రజలంతా సుఖ శాంతులతో వర్ధిల్లేలా చూడాలని కనకదుర్గమ్మ తల్లిని వేడుకుంటున్నా. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిర్వహించుకునే దసరా పండుగ మన జీవితాల్లో కొత్త వెలుగు నింపాలని ఆకాంక్షిస్తున్నా. దుష్ట సంహారం తర్వాత శాంతి, సౌభ్రాతృత్వంతో అందరూ కలిసిమెలిసి జీవించాలన్నదే దసరా పండుగ సందేశం. ఇదే స్ఫూర్తితో శాంతియుత, అభివృద్ధికారక సమాజం కోసం కృషి చేద్దాం. శక్తి ఆరాధనకు ప్రాధాన్యతనిచ్చే ఈ పండుగ దినాల్లో అమ్మవారి దివ్యమంగళ రూపాన్ని తొమ్మిది అవతారాల్లో దర్శించుకున్నాం. మరోవైపు ఆ దేవదేవుడైన తిరుమల వేంకటేశ్వరుడి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుపుకున్నాం. ఇదే ఒరవడితో సర్వజన సంక్షేమాన్ని కొనసాగిద్దాం. మరొక్కమారు అందరికీ మనస్ఫూర్తిగా దసరా శుభాకాంక్షలు తెలుపుతున్నాను' అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆ కుటుంబం గుండెల నిండా పసుపు జెండా..!

- ఐదేళ్లు వైసీపీ దాష్టీకాలపై పోరాటం
- టీడీపీ ఫ్యామిలీకి అండగా నిలిచిన మంత్రి లోకేష్



అమరావతి(చైతన్యరథం): పేద కుటుంబం. కానీ తెలుగుదేశం పార్టీని అభిమానించడంలో పెద్ద కుటుంబం. గత ఐదేళ్లపాటు అధికార వైసీపీ దాష్టీకాలను పసుపు జెండాని అండగా చేసుకుని మరీ ఎదిరించారు. వారే గురజాల నియోజకవర్గం పిడుగురాళ్ల మండలం, కోనంకి తాండాకి చెందిన బాణావత్ లక్ష్మీదేవి బాయి, వెంకటేశ్వర్లు నాయక్‌లు. నాటి అధికార వైసీపీ ముష్కరులు వేధించినా తొణకక, బెణకక వీరి పన్నెండేళ్ల కొడుకు ఇంటిపై తెలుగుదేశం జెండా ఎగురవేశాడు. ఇది చూసి తట్టుకోలేని జగన్ సైకో సైన్యం ఆ పిల్లాడి నోట్లో పురుగుమందు పోసి చంపేయాలని చూశారు. ప్రాణాపాయస్థితిలో ఉన్న కొడుకుని ఆ తల్లిదండ్రులు వైద్యం చేయించి దక్కించుకున్నారు. కేసుపెట్టినా నాటి పోలీసులు పట్టించుకోలేదు.

తన కొడుకు తమ ఇంటిపై కట్టిన చోటే ఆ తల్లి బాణావత్ లక్ష్మీదేవి బాయి తెలుగుదేశం జెండాని మళ్లీ ఎగురవేసింది. వైసీపీ సైకోలు మళ్లీ దాడులకు తెగబడ్డారు. తెలుగుదేశం జెండాని గుండెల నిండా నింపుకుని పార్టీ కోసం పనిచేస్తున్న కుటుంబం ఇటీవల టీడీపీ కేంద్ర కార్యాలయానికి వచ్చి తమ దుస్థితిని వివరించారు. ఈ సమాచారం తెలుసుకున్న మంత్రి నారా లోకేష్ శుక్రవారం ఉండవల్లి నివాసానికి పిలిపించుకుని తెలుగుదేశం పార్టీ కోసం చూపించిన తెగువని అభినందించారు. ఆర్థిక సాయం అందించి, టీడీపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.



చైతన్యరథం



# మహిళలే.. మహా శక్తిమంతులు!

విజయవాడ (చైతన్యరథం): కష్టాలు, కన్నీళ్లను అధిగమించి విజయాలు సాధించగల శక్తి ప్రతీ మహిళలో ఉందని, అది గ్రహించి ముందడుగువేస్తే విజయాలు వాటంతట అవేవస్తాయని ముఖ్యమంత్రి సతీమణి నారా భువనేశ్వరి పిలుపునిచ్చారు. శుక్రవారం విజయవాడ పున్నమిఘాట్‌లో నిర్వహించిన శక్తి-విజయోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భువనేశ్వరి మాట్లాడుతూ..'దేశవిదేశాల్లోవున్న తెలుగువారందరికీ విజయదశమి శుభాకాంక్షలు. ప్రజలంతా సంతోషంగా ఉండాలి.మన సంస్కృతీ సంప్రదాయాన్ని పదిమందికీ తెలియ చేసే ఉద్దేశంతో కార్యక్రమం చేపట్టినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు. పండుగలు జరుపుకోవడమంటే మన సంస్కృతి, సాంప్రదాయాన్ని పది మందికీ తెలియజెప్పడమే. ప్రతి పండుగా మనకొక ప్రత్యేకం. దసరా అంటే మహిళా శక్తికి నిదర్శనం.అందుకే దసరా పండుగ మహిళలకు ప్రత్యేకమైనది. మహిషాసురుడిని అంతం చేయడానికి త్రిమూర్తుల తేజస్సు నుండి ఉద్భవించిన ఆ మహాశక్తి, తొమ్మిది రోజులు యుద్ధం చేసి.. రాక్షస సంహారంతో విజయం సాధించిన రోజునే విజయదశమిగా జరుపుకుంటాం.నవరాత్రుల్లో ఒక్కో రోజు ఒక్కో అవతారంలో అమ్మవారు భక్తులను అనుగ్రహిస్తారు. దసరా అంటేఅందరికీ గుర్తుకొచ్చే క్షేత్రం ఇంద్రకీలాద్రి.అమ్మలగన్న అమ్మ మనదుర్గమ్మ చల్లని ఆశీస్సులు మనందరిపై ఉండాలని కోరుకుంటు న్నా' అన్నారు.

### సాంకేతిక యుగంలో ఆడబిడ్డల విజయాలు ఎంతో ఆదర్శం

'మహిళా శక్తిని గుర్తించే మంచి కార్యక్రమం జరుపుకుంటున్నాం. మహిళల విజయాలను గుర్తించాలి, ప్రోత్సహించాలి. మనందరిలో ఎంతో శక్తి దాగి ఉంది. దానిని బయటికి తీస్తే ఆ ఫలితాలే గొప్పవి. సాంకేతిక యుగంలో ఆడబిడ్డల విజయాలు ఎంతో ఆదర్శంగా నిలిస్తున్నాయి. మహిళలు అంతరిక్షానికి కూడా వెళుతున్నారు, యుద్ధ విమానాలు నడుపుతున్నారు, సైంటిస్టులు, ప్రజా నాయకులుగా విజయాలు అందుకుంటున్నారు. సర్పంచ్ నుండి రాష్ట్రపతి పదవి వరకు మహిళలు రాణిస్తున్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం కలిగిన మన దేశానికి ఒక గిరిజన మహిళ ద్రౌపది ముర్ము నేడు రాష్ట్రపతిగా ఉండడం గర్వించదగిన విషయం. ప్రభుత్వ, వ్యాపార రంగాల్లో మహిళలు సాధిస్తున్న విజయాలు సమాజాన్ని ముందుకు తీసుకు వెళ్తున్నాయి' అన్నారు భువనమ్మ.

### మహిళాశక్తిని ముందుగా గుర్తించింది అన్న ఎన్టీఆర్

'మహిళలపై వివక్ష, చిన్నచూపు ఇంకా సమాజంలో ఉంది. ఎప్పటినుంచో వస్తున్న కొన్ని అపోహల కారణంగా పూర్తిస్థాయిలో మహిళాశక్తిని ఉపయోగించుకోవడం లేదు. మహిళా సాధికారత జరిగితే ఆ ప్రభావం కుటుంబాలపై ఉంటుంది. కుటుంబాలు బాగుంటే గ్రామాలు, రాష్ట్రాలు బాగుంటాయి. ఈ దిశగా ప్రతి ఒక్కరూ పనిచేయాలి. మహిళలకు అవకాశం కల్పించి, వారిని ప్రోత్సాహించాలి. మహిళలకు అవకాశాలు కల్పించాలని అన్న ఎన్టీ రామారావు దార్శనికతతో ప్రోత్సహించారు. దాంతో మహిళలు ఎన్నో రంగాల్లో విజయాలు సాధించారు. దాదాపు నాలుగు శతాబ్దాల క్రితమే మగవారితోపాటు మహిళలకూ ఆస్తిలో సమాన హక్కు ఉండాలని, ఆడబిడ్డలకు హక్కు కల్పించిన దార్శనికుడు ఎన్టీ రామారావు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించడంతో ప్రజాసేవ చేసేందుకు రాజకీయాల్లోకి పెద్దఎత్తున ఆడబిడ్డలు వచ్చారు. ఆడబిడ్డల చదువు కోసం తిరుపతిలో తొలి మహిళ విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించారు. తర్వాత కాలంలో స్థానిక సంస్థల్లో ఉద్యోగాలు, కళాశాలల్లో 33 శాతం రిజర్వేషన్‌ను మహిళలకు చంద్రబాబు కల్పించారు. మహిళలు వారికాళ్లపై వారు నిలబడాలని డ్వాక్రా సంఘాలు తీసుకువచ్చారు. ప్రతి ఆడబిడ్డ చదువుకోవాలని ప్రతి కి.మీకు ఒక పాఠశాల నిర్మించారు. ఈరోజు మన ఆడబిడ్డ మగవారికి ధీటుగా ధైర్యంగా ఎన్నో కంపెనీల్లో ఉద్యోగాలకు వెళ్తుండడం చూస్తుంటే ఎంతో గర్వంగా ఉంది. ఎన్నో సంస్థల్లో మహిళలు తమ సామర్థ్యంతో ఉన్నత స్థానాలను చేరుకుంటున్నారు. డైరెక్టర్, సీఈవోలుగా ఎదిగి కంపెనీలను ముందుకు తీసుకువెళ్ళడం గొప్ప విషయం' అన్నారు.

### మన శక్తిని మనమే గ్రహించాలి

'మన శక్తిని మనం తెలుసుకోవాలి. హెరిటేజ్ సంస్థను నాకు అప్పగించినప్పుడు నడపగలనా? అన్న సందేహం కలిగింది. కానీ చంద్రబాబు ధైర్యం చెప్పి, ప్రోత్సహించి ముందుకు తీసుకెళ్లారు. నీకంటే నేను బాగా నడపగలనా? అని నాతో అప్పుడప్పుడు అంటుంటారు. జీవితంలో,వ్యాపారాల్లో అనేక సవాళ్లు, అడ్డంకులు, కష్టాలుంటాయి. వాటిని ధైర్యంగా ఎదుర్కొని నిలబడితేనే విజయం సాధిస్తాం. హెరిటేజ్‌లో నేనూ అనేక సవాళ్లు ఎదుర్కొన్నాను. కానీ ఇది నేను చేయగలను,నేను సాధించగలను అనిధైర్యంగా ముందుకెళ్లి విజయం సాధించాను. జీవతంలో పువ్వులు, ముళ్లూ రెండూ ఉంటాయి. వాటన్నింటినీ అధిగమించగల శక్తి మనలో ఉంది. దాన్ని ప్రతి మహిళ గుర్తించి ముందుకెళ్ళాలి. ఒక అమ్మగా,భార్యగా,చెల్లిగా, అత్తగా, ఆడకూతురిగా భిన్నమైన బాధ్యతలు మనపై ఉన్నాయి. ప్రతి మహిళా ఒక శక్తిలా కుటుంబానికి మూలాధారంగా ఉండి నడిపిస్తోంది. అటువంటి మహోత్తర శక్తి మహిళల్లో తప్ప మరెవ్వరిలో లేదు. అందుకే మీ శక్తిని మీరు గుర్తించి, మిమ్మల్ని మీరు నమ్మండి, గౌరవించుకోండి. ఆ నమ్మకమే మిమ్మల్ని ముందుకు తీసుకెళ్తుంది' అని మహిళలకు భువనమ్మ పిలుపునిచ్చారు.

### మన సాంప్రదాయాలు, కళలను మనమే ప్రోత్సహించాలి

'చేనేత వస్త్రాలు, హస్తకళలు మనకున్న గొప్పకళ. వాటిని మనం కాపాడుకోవాలి. చేనేత కార్మికులు పడే కష్టాలు నా కళ్ళతో చూసాను. అందుకే చేనేత వస్త్రాలు ధరించి ఈ పండుగ జరుపుకుందామని పిలుపునిచ్చాను. వారం లేదా నెలలో ఒక్కసారైనా చేనేత వస్త్రాలు ధరించాలి. ప్రముఖులు, రాజకీయ, సినీ, వ్యాపార రంగాల్లో ఉన్నవారు చేనేత వస్త్రాలను కొనుగోలు చేయాలి. చేనేత, గిరిజన ఉత్పత్తులు, కొండపల్లి, ఎట్టుపాక బొమ్మలను మనం కొనుగోలు చేస్తే వారికి మంచి చేసినవారవుతాం' అని భువనమ్మ సూచించారు.

- నిద్రాణమైవున్న శక్తిని తట్టిలేపండి
- ఆడబిడ్డల విజయాలు ఎందరికో ఆదర్శం
- సర్పంచ్ నుంచి రాష్ట్రపతి వరకూ మహిళలే
- మహిళాశక్తికి దార్శనికుడు అన్న ఎన్టీఆర్..
- ఆ దార్శనికతను ముందుకు తీసుకెళ్లింది చంద్రబాబు
- హెరిటేజ్ బాధ్యతలిచ్చినపుడు.. నేనూ భయపడ్డా
- చంద్రబాబు ప్రోత్సాహంతో నా శక్తి నేను గ్రహించా
- కూలికెళ్లే ప్రతి మహిళా నాకు ఆదర్శమూర్తే..
- మహిళా శక్తికి నిదర్శనమే మన దసరా పండుగ
- సంస్కృతీ, సంప్రదాయానికీ ప్రతీకే.. పండుగలు
- రాష్ట్ర ప్రజలందరికీ విజయాలు కలగాలి...
- రాష్ట్రానికి అమ్మవారి ఆశీస్సులు ఉంటాయి...
- శక్తి-విజయోత్సవంలో భువనమ్మ ఆకాంక్ష
- రాష్ట్ర ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు
- ఘనంగా సాగిన శక్తి-విజయోత్సవం



### కూలికి వెళ్ళే ప్రతీ మహిళా నాకు ఆదర్శమే

'దేశంలో నేడు ఉన్నతస్థానాల్లో ఉన్న అనేకమంది మహిళలు సామాన్య కుటుంబాల నుంచి వచ్చినవారే. వారినీ ఆదర్శంగా తీసుకోవాలి. వారిలో పట్టుదల, ధైర్యం, సాధించాలనే లక్ష్యం ఉన్నది గనుకే సాధించగలిగారు. మీలో ఉన్న ఆ దుర్గా శక్తిని గుర్తించండని ప్రతి మహిళను కోరుతున్నా. మీకు విజయం సిద్ధిస్తుంది. కావాల్సింది చిత్తశుద్ధి, పట్టుదలే. తన కుటుంబాన్ని నడిపించడానికి, పిల్లల చదువుకోసం కష్టపడి పనిచేసే ప్రతి సాధారణ మహిళా నాకు ఆదర్శమే. కుటుంబం కోసం కూలి పని చేసుకునే, పాలు అమ్ముకునే, పాడి రైతు మహిళ నాకు ఆదర్శం. భర్తకు ఆర్థికంగా తోడుగా ఉండేందుకు చిన్న చిన్న ఉద్యోగాలు చేస్తున్న ప్రతి మహిళా నాకు ఆదర్శం' అంటూ భువనమ్మ ఉద్వేగానికి లోనయ్యారు.

### అమ్మ ఆశీర్వాదంతో ప్రజలకు విజయాలు

'స్త్రీ లేకపోతే జననం లేదు. స్త్రీ లేకపోతే సృష్టిలో జీవం లేదు. స్త్రీ లేకపోతే అసలు సృష్టే లేదు. అమ్మలు గన్న అమ్మ దుర్గమ్మను ప్రార్థిస్తూ, దుర్గమ్మ శక్తిని తనలో కలిగిన ప్రతి స్త్రీమూర్తిని గౌరవిద్దాం. విజయాలను తెలయజెప్పే విజయదశమి శుభాకాంక్షలు. దుర్గమ్మ తల్లి చల్లని దీవెనలు ప్రతి తెలుగువారిపై ఉండాలని కోరుకుంటున్నాను' అని భువనమ్మ రాష్ట్ర ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.



# మహిళాశక్తికి నిదర్శనమే నారీశక్తి విజయోత్సవం

విజయవాడ(చైతన్యరథం): కృష్ణానది ఒడ్డున పున్నమి ఘాట్ వేదికగా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన నారీశక్తి విజయోత్సవం కార్యక్రమంలో సీఎం చంద్ర బాబు సతీమణి నారా భువనేశ్వరితో పాటు హెూంమంత్రి వంగలపూడి అనిత, మంత్రులు కందుల దుర్గేష్, సవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ అవమానాలను ఆభరణాలుగా మలచుకుని ముందుకు సాగుతున్న స్త్రీ మూర్తులకు పాదాభివందనాలు తెలిపారు. అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళల సేవలను స్మరించుకుని సత్కరించుకోవడం మహాపర్వదినంతో సమానమని, కృష్ణమ్మ సాక్షిగా, దుర్గమ్మ సాక్షిగా దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం సంతోషకరమన్నారు. ప్రతి పురుషుడి విజయం వెనుక ఒక మహి ళ ఉంటుందనే మాటకు నిదర్శనం అమ్మ నారా భువనేశ్వరి అని ప్రశంసించారు. కష్టాలను అధిగమించి సాధించే ప్రతి మహిళ విజయమే శక్తి విజయోత్సవం. సమాజ అభివృద్ధి కోసం ఎన్టీఆర్ ట్రస్ట్ పేరు తో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. లాలనలో అమ్మలు, శాంతి భద్రతలు కాపాడడంలో శివంగులు మా ఐపీఎస్ అధికారులు. విజయవాడ వరదల నుంచి సాక్షాత్తు దుర్గమ్మే కాపాడింది. శక్తి విజయోత్సవానికి శ్రీకారం చుట్టిన నారా భువనేశ్వరి, పర్యాటక శాఖ మంత్రి సహా అధికారులకు అభినందనలు తెలిపారు. దసరా సందర్భంగా ప్రతిఏటా ఆనవాయితీగా ఇలాంటి ఉత్సవాలు జరగాలని ఆకాంక్షించారు. 11 లక్షలపైన క్యూసెక్కుల వరద వచ్చినా బయటపడ్డామంటే అమ్మ దయవల్లేనని, స్త్రీని ఎలా గౌరవించాలో తెలియజెప్పే వేదిక శక్తి విజయోత్సవమన్నారు. యావత్ మహిళా లోకానికి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.



- దుర్గమ్మ సన్నిధిన నిర్వహించడం అభినందనీయం
- ప్రతిపటా ఆనవాయితీగా కార్యక్రమం నిర్వహించాలి
- తొలిరోజు ఉత్సవాల్లో హెూంమంత్రి వంగలపూడి అనిత
- మహిళామణుల సేవలు ప్రశంసనీయమన్న కందుల దుర్గేష్
- చంద్రబాబు వెనుకున్న నారీశక్తి భువనేశ్వరి: మంత్రి సవిత



### మహిళా లోకానికి గెలుపు: కందుల దుర్గేష్

మాతృత్వం, వీరత్వం, దాతృత్వం వంటి నవరసాలను పోషించగలిగేది ప్రపంచంలో కేవలం స్త్రీ మాత్రమేనని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. సృష్టికి ప్రాణం పోసింది మగు వ.. త్యాగం, అనురాగంలో తరగని పెన్నిధి మగువ అంటూ అభివర్ణించారు. స్వాతంత్రోద్య మ సమయంలో మొట్టమొదటగా కత్తిపట్టిన వీరనారి ఝాన్సీలక్ష్మీబాయి దగ్గర నుంచి నేటి చెడు మీద పోరాటం చేస్తున్న ప్రస్తుత ప్రజాప్రతినిధుల వరకు మహిళామణులు సేవలందిస్తు న్నారన్నారు. మహిళామూర్తులకు పురుషులందరూ దన్నుగా నిలవాలని కోరారు. నారీశక్తి విజయోత్సవం కార్యక్రమానికి కర్త, కర్మ క్రియగా వ్యవహరించిన నారా భువనేశ్వరికి ధన్య వాదాలు తెలిపారు. గత ఐదేళ్ల జగన్‌రెడ్డి హయాంలో మహిళా హక్కులు హరించబడ్డాయని, బాలికలు అక్రమ రవాణాకు గురయ్యారని, మహిళాశక్తి సన్నగిల్లిపోయిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు పెద్దపీట వేస్తుందని తెలిపారు. బేటీ బచావో బేటీ పఢావో అన్నమాటను తూచ తప్పక పాటిస్తున్న ప్రధాని మోదీ కూడా దుర్గమ్మ భక్తుడేనని పేర్కొన్నారు. నారీశక్తి విజయోత్సవం కార్యక్రమం నిర్వహించడం రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖకు లభించిన అదృష్టంగా భావిస్తున్నామని చెప్పారు. ఆ శాఖల అధికారులకు, సిబ్బందికి అభినందనలు తెలియజేశారు.





### ఆధ్యాత్మికత ఉట్టిపడేలా కార్యక్రమాలు

తొలిరోజు కార్యక్రమంలో భాగంగా కృష్ణానది ఒడ్డున ఆహ్లాదరకరమైన వాతావరణం లో నవదుర్గలు ప్రతిబింబించేలా మహా హారతి, దసరా ఉత్సవాల చరిత్ర, ఆధ్యాత్మికత ఉట్టిపడేలా కనకదుర్గ అమ్మవారి చరిత్రను వివరించేలా ఇంద్రకీలాద్రి ప్రాశస్త్యం, నవ అవతారాల వివరణ, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, జానపద నృత్యాలు,కోలాటం,దప్పు, తప్పెట గుళ్లు, తెలంగాణ బోనాలు వంటి కళా ప్రదర్శనలతో పాటు హస్తకళా ప్రదర్శనలు, అంతర్జాతీయ రుచులతో ఫుడ్ ఫెస్టివల్, బొమ్మల కొలువు తదితర కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీలు, పలువురు ప్రజాప్రతిని ధులు, ఉన్నతాధికారులు,న్యాయమూర్తుల సతీమణు లు, వివిధ రంగాల నిపుణులు, టూరిజం ఎండీ అభిషిక్త్ కిషోర్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన తదితరులు పాల్గొన్నారు.

### నారీశక్తులు భువనేశ్వరి, బ్రాహ్మిణి

- మంత్రి సవిత

ప్రతి మహిళ అన్ని రంగాల్లో రాణించాలని బీసీ సంక్షేమ మంత్రి సవిత ఆకాంక్షించారు. మహిళా సాధికారతకు అనాడు దివంగత ఎన్టీఆర్ కృషిచేస్తే, ఆయన స్ఫూర్తిగా విజనరీ లీడర్ చంద్రబాబు ముందుకు తీసుకెళు తున్నారన్నారు. వరద విపత్తు సమయంలో కలెక్టరేట్ లోనే పదిరోజులకుపైగా ఉండి పరిస్థితులు చక్కదిద్దేలా కృషిచేసిన సీఎం చంద్రబాబు వెనుక ఉన్న నారీశక్తి, మానవతామూర్తి, అమ్మ నారా భువనేశ్వరి అయితే, రాష్ట్ర ప్రజలకు అండగా నిలవాలని మంత్రి లోకేష్ వెనుక నిలబడ్డ నారా వారి కోడలు నారా బ్రాహ్మణి అని మంత్రి ప్రశంసించారు. అనంతరం నారీశక్తి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చేనేత, హస్తకళల స్టాళ్లను పరిశీలించారు. అమ్మకాలు ఎలా జరుగుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. చేనేత రంగాన్ని, నేతన్నలను ఆదుకోవడానికి సీఎం చంద్రబాబు కృతనిశ్చయంతో ఉన్నారని భరో సా ఇచ్చారు.











### టీసీఎస్‌ను ఆయనే తీసుకొచ్చినట్లు..

# జగన్‌కు ఆత్మ చెప్పిందేమో!

## మంత్రి లోకేష్ ఎద్దేవా



- జగన్‌రెడ్డి తరిమేసిన పరిశ్రమలను మళ్లీ తీసుకువస్తాం
- అభివృద్ధి వికేంద్రీకరణకు కట్టుబడి ఉన్నాం
- ఫేక్ ప్రచారంపై కఠిన చర్యలు
- జగన్ ప్రజల్లోకి వెళ్తానంటే మేం అడ్డుకోం
- కొలనుకొండలో సింహా కియా షోరూమ్‌ను ప్రారంభించిన మంత్రి లోకేష్

మంగళగిరి(చైతన్యరథం): రాష్ట్రానికి టీసీఎస్ సంస్థను తానే తీసుకువచ్చానంటున్న జగన్‌రెడ్డికి.. బహుశా ఆయన ఆత్మ ఆ విషయం చెప్పిందేమో అని విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఎద్దేవా చేశారు. మంగళగిరి సమీపంలోని కొలనుకొండలో సింహా కియా కార్ల షోరూమ్‌ను శుక్రవారం మంత్రి లోకేష్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. గతంలో కూడా చంద్రబాబునాయుడు కియా మోటార్స్‌ను ఏపీకి తీసుకువస్తే వైఎస్ రాజశేఖర్ రెడ్డి లేఖ రాయటం వల్లనే ఆ కంపెనీ వచ్చిందన్నట్లుగా వైసీపీ నేతలు మాట్లాడారని గుర్తుచేశారు. ఇప్పుడు ఎంతో శ్రమించి టీసీఎస్ సంస్థను విశాఖ తీసుకు వస్తుంటే.., తానే తీసుకువచ్చినట్లు జగన్ చెప్పుకుంటు న్నారు. ఆత్మలతో మాట్లాడే అలవాటున్న జగన్‌కు.. ఆయనే టీసీఎస్‌ను తీసుకువచ్చాడని బహుశా ఆయన ఆత్మ చెప్పినట్లుందని మంత్రి లోకేష్ ఎద్దేవా చేశారు. జగన్ రెడ్డి పాలనలో ఎన్ని కంపెనీలు తీసుకువచ్చారు, ఎన్ని ఉద్యోగాలు కల్పించారో బహిర్గతం చేయాలి. టీడీపీ ప్రభుత్వం 2014-19 మధ్య 44వేల పరిశ్రమల ఏర్పాటుతో పాటు 8 లక్షల ఉద్యోగాలు కల్పించినట్లు స్వయంగా వైసీపీ ప్రభుత్వమే శాసనమండలిలో ఒప్పు కుంది.నేడు చంద్రబాబు వచ్చిన తర్వాతనే ఏపీలో పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయి. ఇందులో భాగంగానే టీసీఎస్, లులు వచ్చాయి. ఇంకా అనేక పరిశ్రమలు పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నాయి. గతంలో జగన్‌రెడ్డి తరిమివేసిన పరిశ్రమలన్నీ తీసుకువస్తామని మంత్రి లోకేష్ ఉద్ఘాటించారు.

### అభివృద్ధి వికేంద్రీకరణకు కట్టుబడి ఉన్నాం

రాయలసీమకు.. మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్లు, ఉత్తరాంధ్రకు.. సేవారంగ సంస్థలు తీసుకువస్తాం. కర్నూలుకు.. విండ్, సోలార్, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు, సిమెంట్ ఫ్యాక్టరీలు, కడప, చిత్తూరుకు.. ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీలు, అనంతపురానికి.. ఆటో మొబైల్స్ పరిశ్రమలు, ఉభయగోదావరికి.. ఆక్వా, పెట్రో కెమికల్ పరిశ్రమలు తీసుకువస్తాం. కృష్ణా, గుంటూరులో అనేక పెట్టుబడులు తీసుకువస్తాం. పరి పాలన కేంద్రీకరణతో పాటు అభివృద్ధి వికేంద్రీకరణకు మేం కట్టుబడి ఉన్నామని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

### బుక్‌ల విషయంలో నన్ను చూసి ఇన్‌స్పైర్ అయినట్లుంది

బ్లూ బుక్,గుడ్ బుక్ అంటున్న వైసీపీ.. నన్ను చూసి ఇన్‌స్పైర్ అయినట్లు ఉంది. పాదయాత్రలో వంద బహి రంగ సభల్లో మాట్లాడాను.రెడ్‌బుక్ చూపించి.. చట్టాన్ని ఉల్లంఘించి, ప్రజలను ఇబ్బంది పెట్టిన అధికారులు, వైసీపీ నాయకులపై చట్టబద్ధంగా చర్యలు తీసుకుంటా మని చెప్పాం. ఇప్పటికే యాక్షన్ మొదలైంది.వైసీపీ వేరే పుస్తకాలు పెడితే పెట్టుకోనివ్వండి.. మాకేం భయం లేదని మంత్రి లోకేష్ అన్నారు.

### ఫేక్ న్యూస్ ప్రచారంపై కఠిన చర్యలు

వరదసాయంపై వైసీపీ దుష్ప్రచారం చేస్తోంది. దాదాపు 10 రోజులకు పైగా చంద్రబాబునాయుడు, మంత్రివర్గం మొత్తం విజయవాడలో ముంపు ప్రాంతా ల్లోనే తిరుగుతూ సహాయ చర్యలను పర్యవేక్షించారు. ఆనాడు వైకాపా ఎక్కడుంది? వరద బాధితులను ఆదు కునేందుకు కోటి రూపాయల సాయం ప్రకటించిన జగన్‌రెడ్డి.. ఎక్కడ ఖర్చుపెట్టారో చెప్పాలి. మేం వాస్తవా లన్నీ ప్రజల ముందు పెట్టాం. రీహాబిలిటేషన్ యుద్ధ ప్రాతిపదికన చేపట్టాం. సుమారు రూ.650కోట్లు ఖర్చు పెట్టాం. ఏమైనా లోటుపాట్లు ఉంటే, సాయం అందక పోతే వివరాలు ఇవ్వాలి. దీనిపై చర్యలు తీసుకుంటాం. తప్పులు సరిదిద్దుకునేందుకు ప్రభుత్వంసిద్ధంగా ఉంది. వైసీపీ మాదిరిగా మేం పరదాలు కట్టుకుని తిరగడం లేదు. వరదలు వస్తే జగన్ కనీసం తాడేపల్లి ప్యాలెస్ గేటు కూడా దాటలేదు. వాస్తవాలు ఇప్పుడైనా తెలుసు కోవాలి. ఫేక్ న్యూస్ ప్రచారం చేస్తే కఠిన చర్యలు తీసు కుంటాం. ప్రజలకు వాస్తవాలు తెలుసు. మేం న్యాయ బద్ధంగా వెళ్తామని మంత్రి లోకేష్ చెప్పారు.

### జగన్ ప్రజల్లోకి వెళ్తానంటే మేం అడ్డుకోం

జగన్ ప్రజల్లోకి వెళ్తానంటే వెళ్లనివ్వండి. ఆయన మాదిరిగా మేం గేట్లకు తాళ్లు కట్టబోం. గతంలో చంద్ర బాబు ధర్నా చేయాలంటే అనుమతులు కూడా ఇవ్వ లేదు. రాజ్యాంగబద్ధంగా ఎవరైనా ప్రజల్లోకి వెళ్లవచ్చు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.

గుంటూరులో ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణం త్వరలోనే చేపడతాం. అన్నీ పద్ధతి ప్రకారం చేస్తాం. మంగళ గిరిలో ఎయిమ్స్‌కు నీటి సరఫరాతో పాటు వంద పడ కల ఆసుపత్రి నిర్మాణం త్వరలోనే చేపడతాం. మూడు నెలల్లో మంగళగిరిలో భూగర్భ డ్రైనేజీ పనులు చేపడ తాం. దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న వారికి పట్టాలు ఇస్తాం. పార్టీలో కష్టపడిన వారికి నామినేటెడ్ పదవులు ఇస్తాం. సనాతన ధర్మ బోర్డు విషయంలో అందరితో చర్చించి నిర్ణయం తీసుకుం టాం. రోడ్ల నిర్మాణం కూడా త్వరలోనే చేపడతాం. ఐదేళ్లలో రోడ్లను వైసీపీ పట్టించుకోలేదని మంత్రి లోకేష్ విమర్శించారు.











# ప్రజాదర్బార్ వినతుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

- సిబ్బందితో పక్షానికోసారి ప్రత్యేకంగా మంత్రి లోకేష్ భేటీ
- వచ్చిన సమస్యలు, పరిష్కారంపై వివరాలు తెలుసుకుంటున్న మంత్రి
- పరిష్కారం కోసం స్వయంగా మంత్రులతో మాట్లాడుతున్న వైనం
- 41వ రోజు నారా లోకేష్ "ప్రజాదర్బార్"లో ప్రజల విన్నపాలు
- అండగా ఉంటానని మంత్రి హామీ



అమరావతి(చైతన్యరథం): ప్రజాదర్బార్‌లో వివిధ వర్గాల ప్రజల నుండి వస్తున్న వినతుల పరిష్కారంపై రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ప్రజా దర్బార్ సిబ్బందితో ప్రతి 15 రోజులకు ఒకసారి సమావేశమై సమస్యల పరిష్కారంలో పురోగతిని తెలుసుకుంటున్నారు. వివిధ శాఖల వారీగా ఎన్ని వినతులు వచ్చాయి, వాటిలో ఎన్ని పరిష్కరించాం అనే వివరాలు ఆరా తీస్తున్నారు. స్వయంగా తానే సంబంధిత మంత్రులతో మాట్లాడుతూ ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరుతున్నారు.

ఆక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా వివిధసమస్యలతో బాధపడుతున్న ప్రజలు శుక్రవారం ఉండవల్లిలోని నివాసంలో మంత్రి నారా లోకేష్ నిర్వహించిన "ప్రజాదర్బార్"కు తరలివచ్చారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలపై మంత్రి నారా లోకేష్‌ను కలిసి విన్నపాలు అందజేశారు. 41వ రోజు "ప్రజదర్బార్"లో ప్రతిఒక్కరి విజ్ఞప్తిని పరిశీలించిన మంత్రి.. సమస్యలను సంబంధిత శాఖలకు పంపి పరిష్కరానికి కృషిచేస్తామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.

## మంగళగిరి నియోజకవర్గం నుంచి వచ్చిన విజ్ఞప్తులు

అనారోగ్యంతో బాధపడుతున్న తనకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని ఉండవల్లికి చెందిన కే.మంగ విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

ఇంజనీరింగ్ చదివిన తాను నిరుద్యోగిగా ఉన్నానని, వివాహమై.ఇద్దరు పిల్లలున్న తనకు కుటుంబ పోషణ భారంగా మారిందని, విజయ డెయిరీలో ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని మంగళగిరికి చెందిన కె.రాణి విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న తనభర్తకు పెన్షన్ మంజూరుచేసి ఆదుకోవాలని తాడేపల్లి సుందరయ్య నగర్‌కు చెందిన నాగేశ్వరమ్మ విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

కుటుంబ పోషణ కోసం మంగళగిరిలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో హౌస్ కీపింగ్ ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని నవులూరుకు చెందిన ఎలిజాల వెంకటరమణ విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.










## రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన విజ్ఞప్తులు

అనారోగ్యంతో భర్త,రోడ్డుప్రమాదంలో కుమారుడిని కోల్పోయి ఏకాకిగా మారిన తనను ఉన్న కోడలు ఆదరించడం లేదని. కుమారుడి మృతితో ప్రభుత్వం, బీమాద్వారా అందిన రూ.65లక్షల పరిహారం, ప్రభుత్వ ఉద్యోగం అనుభవిస్తూ కోడలు దుర్గాభవాని తనకు అన్యాయం చేసిందని పల్నాడుజిల్లా పిడుగురాళ్లకు చెందిన వడ్డెంగుంట శేషవాణి.. మంత్రి నారా లోకేష్‌ను కలిసి కన్నీటిపర్యంతమయ్యారు. 2012లో వినుకొండ ఆర్టీసీ డిపోలో ఏడీసీగా పనిచేస్తూ అనారోగ్యంతో భర్త మరణించారు. కారుణ్య నియామకం కింద ఉద్యోగం పొందిన కుమారుడు 2021లో జరిగిన అనుమానాస్పద రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ప్రభుత్వం అందించిన ఆర్థికసాయం, బీమా పరిహారం, ఉద్యోగం కోడలికే దక్కింది. ఎలాంటి ఆధారం,ఆస్తి పాస్తులు లేని తనను పట్టించుకోకుండా రోడ్డున పడేసి, కోడలు మానసికంగా వేధింపులకు గురిచేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. విచారించి తగిన న్యాయంచేయాలని విజ్ఞప్తిచేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

తీవ్ర అనారోగ్యంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న తమ కుమారుడి వైద్యానికి ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని పల్నాడుజిల్లా చిలకలూరిపేట మండలం పురుషోత్తమపట్నానికి చెందిన గాదె గోపాలకృష్ణ. మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తిచేశారు. ఊపిరితిత్తులలో రక్తం గడ్డకట్టి ఓ ప్రైవేటు ఆసుపత్రిలో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నాడని, ఇప్పటివరకు రూ.6లక్షల వరకు ఖర్చుచేశామని, ఇంకా రూ.20 లక్షల వరకు వ్యయమవుతుందని వైద్యులు తెలిపారని కన్నీటిపర్యంతమయ్యారు. డ్రైవింగ్ వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న తమకు ఆర్థిక స్థోమత లేదని, ఆర్థిక సాయం అందించి కుమారుడి ప్రాణాలను నిలపాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

అధికవడ్డీ వసూలుతో తీవ్రంగా నష్టపోయాయని, విచారించి తగిన న్యాయం చేయాలని విజయవాడకు చెందిన జక్క వీరస్వామి విజ్ఞప్తి చేశారు. స్థానికంగా ఉండే జాస్తి రమణి వద్ద నాలుగేళ్ల క్రితం రూ.2 లక్షల వరకు అప్పుచేశానని, అయితే రూ.10వడ్డీ అంటూ బెదిరించి ఇప్పటి వరకు తనవద్ద నుంచి రూ.7.50 లక్షలు వసూలు చేశారని, మరో రూ.4లక్షలు చెల్లించాలంటూ వేధిస్తున్నారని కన్నీటిపర్యంతమయ్యారు. పరిశీలించి తగిన న్యాయం చేస్తామని మంత్రి భరోసా ఇచ్చారు.

దివ్యాంగురాలినైన తనకు ఎలాంటి ఆధారం లేదని. పెన్షన్ మంజూరుచేసి ఆదుకోవాలని కృష్ణాజిల్లా కోడూరు మండలం ఉల్లిపాలెంకు చెందిన జి.సుగుణ విజ్ఞప్తిచేశారు.పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

గత 9 దశాబ్దాలుగా గ్రామంలో కొనసాగుతున్న ప్రభుత్వ పాఠశాలను గత ప్రభుత్వం మూసివేసిందని, దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, తిరిగి పునరుద్ధరించాలని ప్రకాశం జిల్లా పర్చూరు మండలం తూర్పు పెద్దివారిపాలెం, యద్దనపూడి మండలం పడమర పెద్దివారిపాలెం గ్రామస్థులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

ఇంజనీరింగ్ చదివిన తనకు శ్రీసిమెంట్స్ కంపెనీలో శాశ్వత ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని పల్నాడుజిల్లా పిడుగురాళ్లమండలం తుమ్మల చెరువుకుచెందిన నల్లమేకల అశోక చక్రవర్తి విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

# వరద బాధితుల కోసం భారీగా విరాళాలు

## - మంత్రి లోకేష్‌కు చెక్కులు అందజేసిన ప్రముఖులు

అమరావతి (చైతన్యరథం): వరద బాధితులను ఆదుకునేందుకు దాతలు పెద్దఎత్తున స్పందిస్తున్నారు. పలువురు ప్రముఖులు శుక్రవారం మంత్రి లోకేష్‌ను కలిసి ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళాల చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా దాతలకు మంత్రి లోకేష్ కృతజ్ఞతలు అందజేశారు.

సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.విజయకుమార్ రూ.1,27,34,809

చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు రూ.20,36,116

ఒంగోలుఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రూ.8,81,748

కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు రూ.4,65,726

ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజెస్ మ్యానేజ్మెంట్ అసోసియేషన్ తరపున 31,50,000

మదనపల్లి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ తరపున విజయ్ భాస్కర్ రూ.19 లక్షలు

వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్‌స్టిట్యూట్ తరపున వాసిరెడ్డి విద్యాసాగర్ రూ.10,00,000

కేకేఆర్ అండ్ కేఎస్ఆర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ తరపున రూ.10,00,000

నందిపాటి జోగారావు రూ.1,92,000

కంచెర్లపల్లి సతీష్ రూ.1,00,000

చెరుకూరి నారాయణరావు రూ.10,116

















# నాలుగు నెలల్లోనే 120కి పైగా పనులు చేసిన మంచి ప్రభుత్వం

## పూటకో అబద్ధం... రోజుకో కుట్ర చేస్తున్న జగన్ ముఠా

2014 అక్టోబర్ నాటికి చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలే అయింది. రాష్ట్ర ఖజానాను జగన్ దివాళా తీయించినా.. నాలుగు నెలల్లోనే 120కి పైగా అభివృద్ధి, సంక్షేమ పథకాల్ని అమలు చేసిన మంచి ప్రభుత్వం ఇది. పింఛను ఒకేసారి రూ.1000 పెంచి రూ.4 వేలుగా 1వ తేదినే ఇళ్ల వద్ద ఇవ్వడం జరుగుతోంది. 175 అన్న క్యాంటీన్లను ప్రారంభించి పేదల ఆకలి తీరుస్తోంది. ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు చేసి ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించింది. పంచాయతీలకు రూ.1,452 కోట్లు, మున్సిపాలిటీలకు రూ.300 కోట్లు నిధులు సమకూర్చింది. ధాన్యం బకాయిలు రూ.1,674 కోట్లు విడుదల చేసింది. ఆరోగ్యశ్రీకి రూ.700 కోట్లు బకాయిల నిధులు విడుదలయ్యాయి. నీరు చెట్టు బకాయిలు రూ.256 కోట్లు చెల్లించింది. వరదల్లో పంట నష్టం రూ.2 వేలనుండి రూ.10 వేలకు పెంచి 4 లక్షలమందికి రూ.601 కోట్లు ఇచ్చింది. రేషన్ బియ్యంతోపాటు తగ్గింపు ధరల్లో పంచదార, కందిపప్పు, వంటనూనె ఇస్తోంది. గత ప్రభుత్వం పెట్టిన గుడ్లు, చిక్కీల బకాయిలు రూ.175 కోట్లు చెల్లించింది. విదేశీ విద్య బకాయిలు రూ.32 కోట్లు విడుదల చేసింది. రోడ్ల మరమ్మతులకు రూ.476 కోట్లు విడుదల చేసింది. నెలనెలా 1వ తేదీనే ఉద్యోగులు, పెన్షనర్లకు జీతాలు ఇస్తోంది.

విభజన చట్టం హక్కుల సాధనలో భాగంగా అమరావతికి రూ.15 వేల కోట్లు, పోలవరానికి రూ.12,500 కోట్లు సాధించడం జరిగింది. కర్నూలు జిల్లా ఓర్వకల్లు, కడప జిల్లా కొప్పర్తి పారిశ్రామిక పార్కులకు 25 వేల కోట్ల పెట్టుబడులు, 75 వేలమందికి ఉపాధికి కేంద్రం నుండి ఆమోదం పొందింది. విశాఖ రైల్వే జోన్ భూమిపూజకు చురుగ్గా ఏర్పాటు జరుగుతోంది. విశాఖ స్టీలు ప్రైవేటీకరణ కాకుండా రక్షించింది. ఉత్తరాంధ్ర, రాయలసీమలోని 7 జిల్లాలతోపాటు అదనంగా ప్రకాశం జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ సాధించింది. తెలంగాణ నుంచి రూ.2,500 కోట్లు బకాయిలు తెచ్చింది. రూ.55 వేల కోట్ల విలువైన జాతీయ రహదారులు రెండున్నరేళ్లలో పూర్తి చేయడానికి కేంద్రం అనుమతి పొందింది. రూ.70 వేలకోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులు వేగంగా అమలుకు అనుమతులు సాధించింది.

15వేల ఉద్యోగాల కల్పనకు హెచ్‌సీఎల్‌ను, 10 వేల ఉద్యోగాల కల్పనకు టీసీఎస్‌ను ఐటీ మంత్రి నారా లోకేష్ సాధించారు. అలాగే నాలుగు నెలల్లోనే 60 వేలకోట్ల పెట్టుబడులను ఆకర్షించడమైంది. ఇవికాక 70 వేల కోట్లతో బీపీసీఎల్ నిర్మాణం కాబోతోంది. విద్యుత్ రంగంలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడుల ఆకర్షణ, 7.5 లక్షల ఉద్యోగాల కల్పనకు కృషి జరుగుతోంది. గ్రామాల్లో రూ.4,500 కోట్లతో 30 వేల అభివృద్ధి పనులు చేపట్టడానికి పంచాయతీరాజ్ శాఖామంత్రి పవన్ కల్యాణ్ కృషి చేస్తున్నారు. 13,326 పంచాయతీల్లో ఒకేరోజు గ్రామ సభలు నిర్వహించి అతి పెద్ద గ్రామ పాలనగా "వరల్డ్ రికార్డు యూనియన్" తమ రికార్డుల్లో నమోదు చేసింది. సౌదీ ఎడారిలో దుర్భర స్థితిలో ఉన్న మామిడిదుర్గ, జుబేద, జుబేర్, వీరేంద్రలను లోకేష్ స్వదేశానికి వచ్చేలా చేశారు. తుంగభద్రలో కొట్టుకపోయిన గేటును వరద సమయంలోనే బిగించి రాయలసీమను కాపాడింది చంద్రన్న ప్రభుత్వమే. బుడమేరు గండ్లను యుద్ధప్రాతిపదికన పూడ్చారు. ప్రకాశం బ్యారేజీని ఢీకొట్టించిన మూడు పెద్ద ఐరన్ బోట్లను తొలగించడమైంది. కుట్రదారులైన వైసీపీ నాయకుల్ని అరెస్టు చేయడమైంది. ప్రజావేదిక, ప్రజాదర్బార్‌ల ద్వారా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ మరియు ఇతర మంత్రులు 50 వేలకు పైగా



ప్రజా ఫిర్యాదులు స్వయంగా తీసుకున్నారు. తిరుమల లడ్డూ ప్రసాదం నాణ్యత పెంచడమైంది. యువగళం పాదయాత్ర హామీమేరకు బంగారుపాళెంలో డయాలసిస్ యూనిట్‌ను లోకేష్ ప్రారంభించారు. ముచ్చుమర్రి గ్యాంగ్ రేప్ నేరస్థులపై కఠిన చర్యలు తీసుకోబడ్డాయి. మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి 1489 కొత్త బస్సుల కొనుగోలు, దీపావళికి మూడు గ్యాస్ సిలెండర్లు ఇవ్వడం జరుగుతుంది. డిసెంబర్‌లోపు డీఎస్సీ పూర్తి చేసి 16,437 ఉపాధ్యాయ నియామకాలు చేపట్టడమవుతుంది. అక్టోబర్ 16నుండి విషపూరిత మద్యం బ్రాండ్ల స్థానంలో నాణ్యమైన మద్యం షాపుల ప్రారంభం జరుగుతోంది. అక్టోబర్ నెలాఖరులోపు కొత్త ఇసుక రీచ్‌లు ప్రారంభమౌతాయి.

### జగన్ మొదటి నాలుగు నెలల పాలనలో...


రూ.250 పింఛన్ ఇవ్వడం తప్ప మరే హామీని జగన్ అమలు చేయలేదు. 5వ నెలలో డ్రైవర్లకు 10 వేలు ఇచ్చాడు తప్ప మరేమీ చేయలేదు. రెండోవైపు అన్న క్యాంటీన్లు, పండుగ కానుకలు, పెళ్లి కానుకలు, విదేశీ విద్య, నిరుద్యోగ భృతిలాంటి 100కు పైగా చంద్రన్న సంక్షేమ పథకాలను రద్దు చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సబ్‌ప్లాన్ నిధులు దారిమళ్లించాడు. ప్రశ్నించిన ఈ వర్గాలవారిని 600 మందిని హత్యలు చేశారు. వైసీపీ మేనిఫెస్టో హామీలు 85 శాతం అమలు చేయలేదు. ధరలు, పన్నులు, చార్జీలు భారీగా పెంచి బాదుడే బాదుడుగా చేశాడు. ల్యాండ్, శాండ్, వైన్, మైన్, డ్రగ్స్, గంజాయి, ఎర్రచందనం మాఫియాలుగా మారి 10 లక్షల కోట్లు దోపిడీ చేశారు. 10 లక్షల ఎకరాలు అసైన్‌మెంట్ భూముల కబ్జాకు కుట్ర పన్నారు. పది రూపాయలు ఇచ్చి వంద రూపాయలు కొట్టేసే నవ మోసాలే జగన్ పథకాలు.

### జగనే వచ్చి ఉంటే...

పింఛన్ రూ.3 వేలే. రూ.4 వేలు వచ్చి ఉండేది కాదు. అన్న క్యాంటీన్లు ఉండేవి కాదు. పంచాయతీలు, మున్సిపాలిటీలు దివాళా తీసేవి. పెట్టుబడులు వచ్చేవి కాదు. ప్రజల ధన, మాన ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ ఉండేది కాదు. కరెంటు కోతలు, చార్జీల మోతలతో ప్రజలు అల్లాడేవారు. వరదలు, విపత్తుల్లో ప్రజల్ని గాలికి వదిలేసేవారు. రౌడీలు, హంతకులు పేట్రేగిపోయేవారు. విషపూరిత మద్యంతో ఎంతోమంది తాళిబొట్లు తెగి ఉండేవి.

### పూటకో అబద్ధం రోజుకో కుట్ర

వినుకొండలో వైకాపా నాయకుల మధ్య ఘర్షణలో ఒకరు చనిపోయారు. ఈ హత్యను టీడీపీకి అంటగట్టడమేకాక రాష్ట్రంలో 36మంది హత్యకు గురయ్యారని జగన్ ఢిల్లీలో ధర్నా చేశారు. రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులు రాకుండా చేసేందుకు ఇక్కడ శాంతిభద్రతలు లేవని కలరింగ్ ఇచ్చే కుట్ర చేశారు. నీవు చెబుతున్న 36మంది పేర్లు ఇవ్వండి చర్య తీసుకుంటామని సీఎం ప్రకటించినా.. జగన్ ఆ పేర్లు ఈనాటికీ ఇవ్వలేదు. అంటే 36 మంది హత్య కావింపబడ్డారనే జగన్ ఆరోపణ పచ్చి అబద్ధమే అని స్పష్టమైంది. విజయవాడ వరదల్లో 60మంది చనిపోయారని మరో అబద్ధపు ప్రచారం చేశారు. ఆ పేర్లు ఇవ్వమని ప్రభుత్వం కోరితే నేటికీ జగన్ ఇవ్వలేదు. అంటే అది అబద్ధం కావడమే. అలాగే కృష్ణ వరదల్లో అమరావతి మునిగిందని మరో అబద్ధపు ప్రచారం చేశారు. కృష్ణా నదికి వరద చరిత్రలో ఎన్నడూ రానంతగా 11.43 లక్షల క్యూసెక్కుల వరద వచ్చింది. అయినా అమరావతి మునిగి పోలేదని మీడియా సాక్షిగా స్పష్టమైంది. చంద్రబాబు ఇంటిని రక్షించుకోవడం కోసమే వెలగలేరు లాకులు ఎత్తివేసారని మరో అబద్ధపు ప్రచారం చేశారు. వెలగలేరు లాకులు ఎత్తకపోతే అన్నమయ్య డ్యాంలాగా కొట్టుకుపోయి పెద్దఎత్తున ప్రాణనష్టం జరిగి ఉండేది. బుడమేరు వరద విపత్తుకు కారణం దాన్ని వైకాపా నేతలు ఆక్రమించడం, బుడమేరు పనులను జగన్ ప్రభుత్వం నిలిపివేయడం వల్లే అది జరిగింది. విజయవాడ వరద సహాయం రూ.203 కోట్లు ఇస్తే అందులో రూ.534 కోట్లు అవినీతి జరిగిందని మరో అబద్ధపు ప్రచారం చేశారు. వైకాపా రంగులు ఉన్న మూడు పెద్ద ఐరన్ బోట్లతో ప్రకాశం బ్యారేజీని విధ్వంసం చేసే కుట్ర చేశారు. గతంలో తునిలో రత్నాచల్ ఎక్స్‌ప్రెస్ రైలుకు చెందిన 16 భోగీలను నిలువునా తగలబెట్టే కుట్ర చేశారు. బాబాయి వివేకాను హత్య చేయించి నారాసుర రక్త చరిత్ర అంటూ జగన్ మీడియాలో అబద్ధపు రాతలు రాశారు. కోడికత్తి కుట్ర చేసి టీడీపీకి అంటగట్టే కుట్ర చేశారు. ఎన్నికల లబ్ధికి గులకరాయి కుట్ర చేసి ఒక బీసీ బాలుడిని జైలు పాలు చేశారు. ఈ నేరాన్ని టీడీపీకి అంటగట్టి అబద్ధపు ప్రచారం చేశారు. తన అబద్ధాలు, కుట్రలు టీడీపీకి అంటగట్టి చెప్పిన అబద్ధమే 100సార్లు చెప్పడం జగన్ ట్రేడ్ మార్క్‌గా ఉంది.



గురజాల మాల్యాద్రి
ఛైర్మన్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్

చైతన్యరథం

# ప్రతి పేదకూ ఇల్లు

## ఐదేళ్లలో శాశ్వత గృహ వసతికి ప్రణాళిక ◆ గృహనిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి



అమరావతి,అక్టోబరు 11: రాష్ట్రంలో ఏ పేదవాడూ నాకు ఇల్లు లేదనే మాట అనకుండా వచ్చే ఐదేళ్లలో నిరుపేదలందరికీ శాశ్వత గృహ వసతి కల్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశం చేశారని, ఆ లక్ష్య సాధన దిశగా గృహనిర్మాణ శాఖ ముందుకు అడుగులు వేస్తోందని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. రాష్ట్ర సచివాలయం నాల్గవబ్లాక్ మొదటి అంతస్తులో ఆధునీకరించబడిన తన చాంబరు లోకి శాస్త్రోక్తంగా శుక్రవారం ఆయన ప్రవేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తనకు మంత్రిగా అవకాశమిచ్చి సీఎం చంద్రబాబు, నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు, దేశ ప్రధాని నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు మేలు చేయు డానికి, పారదర్శక పాలన అందించడానికి తమ ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. ఆ దిశలోనే రాష్ట్రంలోని నిరుపేదలందరికీ నాణ్యమైన ఇళ్లు నిర్మించి ఇచ్చేందుకు చర్యలు చేపట్టామన్నారు. గత పాలకుల హయాంలో గృహ నిర్మాణశాఖలో ఎన్నో అవకతవకలు జరిగాయని, నిరుపేదల గృహ నిర్మాణాలకై కేంద్ర మిచ్చిన దాదాపు రూ.4.5వేల కోట్ల నిధులను పక్క దోవపట్టించి నిరుపేదలకు అన్యాయం చేశారన్నారు. గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒక్కొక్క యూనిట్‌కు రూ.2.5లక్షల ఋణ సాయమం దిస్తే.. దాన్ని రూ.1.8 లక్షలకు తగ్గించడమే కాకుండా ఎస్సీ, ఎస్టీల గృహ నిర్మాణానికై రూ.50వేల నుండి లక్ష వరకు అదనంగా అందజేసే ఆర్థిక సాయాన్నీ పూర్తిగా రద్దు చేసిన ఘనత గత ప్రభుత్వానిదేనన్నారు. రాష్ట్రాభి వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలిచ్చే విషయంలోనే కాకుండా, ఇంకా వారికి ఏ విధంగా మేలు చేకూర్చగలమో అనే కోణంలో ఆలోచించి ప్రతిపాదనలు రూపొందించాలని ఈమధ్య జరిగిన సమీక్షా సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలమేరకు తగు చర్యలు చేపట్టామని మంత్రి తెలిపారు.

గత ప్రభుత్వ హయాంలో ఎన్నో తప్పిదాలు జరిగా యని, రాష్ట్రాన్ని రూ.10.50 లక్షల కోట్ల అప్పుల ఊబి లోకి దింపడమే కాకుండా, ప్రభుత్వ ఉద్యోగులకు జీతా లివ్వలేని పరిస్థితికి రాష్ట్రాన్ని తెచ్చారన్నారు. రాష్ట్రంలో ఎటువంటి ఆదాయ వనరులు, అభివృద్ధి లేకుండా చేశారని అంటూనే.. ఆ తప్పిదాలను చక్కదిద్ది రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు తమ ప్రభుత్వ వంద రోజుల పాల నలో ఎంతో కృషి చేసిందన్నారు. యువతీ యువకుల కు ఉపాధి అవకాశాలు లేకుండా చేశారని, అభివృద్ధిని అందిపుచ్చుకునేలా యువతీ యువకులను సిద్ధం చేయాలనే లక్ష్యంతో రాష్ట్రంలో స్కిల్ సెన్సెస్ ద్వారా ఉపాధి అవకాశాలు పెంచేందుకు కృషి చేస్తున్నామన్నా రు. ప్రజలు కేవలం సంక్షేమ పథకాలపైనే ఆధార పడకుండా వారికి బంగారు భవిష్యత్తు కల్పించే దిశగా కృషి జరుగుతోందని, 2029నాటికి రాష్ట్ర జీడిపి, ప్రతి పౌరుడి తలసరి ఆదాయం పెంచాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ దశల వారీగా అమలు చేస్తున్నామని, సామాజిక భద్రతా పింఛన్లను రూ.4వేలకు పెంచి, మూడు నెలల బకాయిలను కలిపి రూ.7వేలు చెల్లించిన విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్రా నికి మంచి నాయకత్వముంటే ప్రభుత్వ ఉద్యోగులు కూడా మంచి ఫలితాలు చూపగలరనే విధంగా ఒకే రోజున 65లక్షల మందికి పెన్షన్‌ను ప్రభుత్వోద్యోగులు పంపిణీ చేశారన్నారు. గత ప్రభుత్వ బకాయిలతో మాకు సంబంధంలేదని భావించకుండా గత ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.1600 కోట్ల ధాన్య కొనుగోలు బకా యిలను రైతులకు చెల్లించామన్నారు. కేంద్రం మంచి ఉద్దేశంతో భూహక్కుల చట్టాన్ని తేవాలని ఆలోచన చేస్తే.. ఆ చట్టంలో నిబంధనలను అనుకూలంగా మార్చుకుని దోపిడీకి దారులు వెతుక్కున్నారని, వారి ఆటలు సాగకుండా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేశామన్నారు. విద్య అంటే భవనాలు నిర్మించడం, రంగులు దిద్దడమే కాదని, విద్యార్థులకు చక్కని చదువు, జ్ఞానం, విజ్ఞానం అందజేయాలనే లక్ష్యంతో 16,700 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ వేశామన్నారు. ఈ దీపావళి నుండి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్ల పంపిణీని అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

పాత్రికేయులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధాన మిస్తూ.. గత ప్రభుత్వ హయాంలో ప్రకటనల జారీలో ఇష్టానుసారంగా ప్రవర్తించడమే కాకుండా.. నచ్చిన పేపర్లకు పెద్దఎత్తున ప్రకటనలిచ్చి.. నచ్చని పేపర్లు వాటంతట అవే విత్‌డ్రా అయ్యేలా చేశారన్నారు. సొంత పత్రికను ప్రభుత్వ సొమ్ముతో కొనుగోలు చేయించిన అక్రమాలపై విచారణ జరుగుతుందని, అందుకు సం బంధించిన జీవోను ఇప్పటికే రద్దు చేశామన్నారు. రాష్ట్ర సమాచార పౌర సంబంధాలశాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఎండి కె.రాజబాబు, సమాచార శాఖ అదనపు సంచాలకులు ఎల్ స్వర్ణలత, సంయుక్త సంచాలకులు పి.కిరణ్ కుమార్ తదితరులతో పాటు పలువురు అధికారులు, అనధికారులు మంత్రికి పుష్పగుచ్ఛాలిచ్చి అభినందనలు తెలిపారు.

# సమాచార హక్కు చట్టానికి జగన్‌రెడ్డి తూట్లు

సమాచార హక్కు చట్టం 2005 అక్టోబరు 12 నుంచి భారతదేశంలో అమలులోకి వచ్చింది. నేటితో సహ చట్టం 19 ఏళ్లు పూర్తి చేసుకోబోతోంది. ప్రభుత్వ పాలనలో పారద ర్శకతను పెంపొందించేందుకు పౌరులు కోరిన సమాచారం ఇచ్చి వారికి జవాబుదారీగా ఉండాలన్నదే సహ చట్టం ఉద్దేశం. అయితే సమాచార హక్కు చట్టం అమలును పరిశీలిస్తే దాని ఉద్దేశం మాత్రం నెరవేరడం లేదు. గత ఐదేళ్లలో రాజకీయ జోక్యం వల్ల ఆంధ్రప్రదేశ్ లో సమాచార కమిషన్ భ్రష్టు పట్టింది. సహ చట్టం అమలు కుంటుపడింది. కేసుల విచా రణలో జాప్యం జరుగుతోంది. సకాలంలో పౌరులకు సమాచారం అందలేదు. జరిమానాలు విధించకపోవడం వల్ల ఆ రూపంలో వచ్చే ఆదాయాన్ని ప్రభుత్వం నష్టపోయింది.

### సమాచార కమిషనర్ల వైఫల్యం

దేశంలో 19 ఏళ్ల క్రితం ప్రారంభమైన సమాచార హక్కు చట్టం ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యంతో దాని లక్ష్యం నెరవేరలేదు. 2006 మార్చి 2న రాష్ట్రంలో సమాచార కమిషనర్ల నియామకంతో సమాచార కమిషన్ ప్రారంభమైంది. అయితే కమిషనర్లుగా పనిచేసిన వారిలో ఎక్కువమంది తమ విధులు సక్రమంగా నిర్వర్తించడంలో విఫలమయ్యారు. ప్రజలకు సమాచారం అందకపోవడానికి కారకులయ్యారు.

### ఉల్లంఘిస్తే జరిమానాలు, క్రమశిక్షణా చర్యలు

సహ చట్టం ప్రకారం సరైన కారణం లేకుండా దరఖాస్తు స్వీకరించడానికి నిరాకరిం చినా, నిర్దీత కాలంలో సమాచారాన్ని దరఖాస్తుదారునికి ఇవ్వక పోయినా, దుర్మార్గంగా సమాచారాన్ని నిరాకరించినా, తెలిసి కూడా తప్పుడు..అసంపూర్ణ..తప్పుదోవ పట్టించే సమాచారం ఇచ్చినా, సమాచారాన్ని ధ్వంసం చేసినా సదరు ప్రభుత్వ కార్యాలయాల రాష్ట్ర పౌర సమాచా ర అధికారులకు తప్పనిసరిగా జరిమానాలు విధించమని, సంబంధిత సర్వీస్ రూల్స్ ప్రకారం వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోమని సమర్థ అధికారులకు సిఫార్సు చేయమని సహ చట్టం చెబుతోంది. అయితే రాష్ట్రంలోని ఎక్కువమంది సమాచార కమిషనర్లు ఎటువంటి జరిమానాలు విధించకుండా సహ చట్టాన్ని ధిక్కరించడమే కాక నిర్వీర్యం చేశారు.

### సమాచార కమిషన్ నిర్వాకం

దరఖాస్తుదారు కోరిన సమాచారాన్ని 30 రోజుల లోపు ఇప్పించడం, సమాచారం ఇవ్వని అధికారులపై జరిమానాలు విధించడం, వారిపై క్రమశిక్షణా చర్యలకు సిఫార్సు చేయడం సమాచార కమిషన్ ప్రధానమైన విధులు. కానీ ఇటీవల ఈ వ్యాస రచయితకు జూలై 9వ తేదీతో గల లేఖ ద్వారా "రికార్డులు తనిఖీ చేసుకొనుటకు కమిషన్‌ను వచ్చే డిసెంబరు 05న సందర్శించవచ్చని సమాచార కమిషన్ వారు తెలియజేశారు.

అంటే 30 రోజుల లోపు ఇవ్వవలసిన సమాచారాన్ని 5 నెలల తరువాత రికార్డులు తనిఖీ చేసుకోమని లేఖ పంపారు. సాక్షాత్తు సమాచార కమిషనే నిస్సిగ్గుగా, నిర్లజ్జగా సహ చట్టాన్ని ఉల్లంఘిం చడమంటే సిగ్గుచేటు. వైసీపీ హయాంలో నియమితులైన కమిషనర్ల నిర్లక్ష్య దోరణికి ఇది అద్దంపడుతుంది.

### అప్పీళ్ల విచారణలో జాప్యం

2006 ఫిబ్రవరి 25న అప్పీళ్లను విచారించుటకు విడుదల చేసిన జీవో 66లో అప్పీళ్ల విచారణకు కాలపరిమితిని నిర్ణయించనందు వల్ల సమాచార కమిషన్‌లో అప్పీళ్ల విచారణ లో నెలల తరబడి జాప్యం జరుగుతుంది. తద్వారా దరఖాస్తుదారుకు సమాచారం అందటం లో అన్యాయం జరుగుతుంది.

### నష్ట పరిహారం ఇప్పించని కమిషన్

దరఖాస్తుదారుకు జరిగిన కష్టాన్ని నష్టపరిహారం ద్వారా భర్తీ చేయమని సహ చట్టం చెబుతుండగా నామమాత్రంగా కూడా ప్రభుత్వ కార్యాలయాల రాష్ట్ర పౌర సమాచార అధికారులను దరఖాస్తుదారులకు నష్టపరిహారం చెల్లించమని ఉత్తర్వులు ఇవ్వకుండా సమాచార కమిషన్ సహ చట్టాన్ని ధిక్కరిస్తుంది.

### సెక్షన్ 8 ఉల్లంఘన-సెక్షన్ 6(3) దుర్వినియోగం

గత ఐదేళ్లుగా సెక్షన్ 8కు సంబంధం లేని సమాచారాన్ని కూడా సెక్షన్ 8ని ఉటంకిస్తూ ప్రభుత్వ కార్యాలయాల అధికారులు ప్రజలకు సమాచారం ఇచ్చేందుకు నిరాకరిస్తున్నారు. వారి కార్యాలయాలలో అందుబాటులో ఉండే సమాచారాన్ని కూడా సెక్షన్ 6(3) ప్రకారం ఇతర కార్యాలయాలకు బదిలీ చేస్తూ, ప్రజలకు మాత్రం సమాచారం అందకుండా ఆటంక పరుస్తూ సెక్షన్ 6(3)ని దుర్వినియోగం చేస్తున్నారు. సరైన వ్యక్తులను సమాచార కమిషన ర్లుగా నియమించి సహ చట్టం ప్రకారం ప్రజలకు సమాచారాన్ని నిర్దీత కాలంలో ఇవ్వమని ప్రభుత్వ కార్యాలయాలను ఆదేశించాలని, ప్రజలకు సకాలంలో సమాచారం అందేవిధంగా సముచిత చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

- తోపూరి గంగాధర్,
సమాచార హక్కు సంఘం జాతీయ అధ్యక్షుడు,
టీడీపీ పరిశోధన/సమాచార విభాగం సభ్యుడు,
ఫోన్: 9866688689

బాలికా విద్య, హక్కుల పరిరక్షణకు

## ప్రణాళికాబద్ధంగా కృషి

**- మంత్రి లోకేష్ అంతర్జాతీయ బాలికా దినోత్సవ శుభాకాంక్షలు**



అమరావతి(చైతన్యరథం): అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా బాలికలకు రాష్ట్ర విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు. అండగా నిలిస్తే అవకాశాలు అందిపుచ్చు కుని మన బాలికలు ఆకాశమంత ఎత్తుకు ఎదుగుతారన్నారు. బాలికా విద్య, హక్కుల పరిరక్షణకు కూటమి ప్రభుత్వం ప్రణాళికా బద్ధంగా కార్యాచరణ అమలు చేస్తోందన్నారు. లింగ వివక్షకి తావు లేకుండా, సమానత్వ భావన పెంపొందించే చర్యలు చేపడుతోంద న్నారు. విద్యార్థి దశ నుంచే మహిళల పట్ల గౌరవభావం పెరిగేలా పాఠ్యప్రణాళిక రూపొందిస్తున్నామని మంత్రి లోకేష్ తెలిపారు.

# భక్తుల మనోరథాన్ని అధిరోహించిన దేవదేవుడు

## - తిరుమలలో వేడుకగా రథోత్సవం





తిరుమల (చైతన్యరథం): తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో ఎనిమిదో రోజు శుక్రవారం ఉదయం ఉభయదేవేరులతో కూడిన శ్రీ మలయప్ప స్వామి వారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి రథాన్ని లాగి తరించారు. ఉభయ దేవేరులతో మలయప్పస్వామిని మహోన్నత రథంపై అధిష్ఠింపజేసి ఆలయ వీధుల్లో విహరింపజేశారు. శ్రీవారికి భక్తులు అడుగడుగునా నీరాజనాలు సమర్పించారు. గోవిందనామస్మరణతో ఆలయ మాడవీధులు మారుమోగాయి. తిరుమాడ వీధులలో రథాన్ని లాగేటప్పుడు ప్రమాదాలు జరుగకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. రథానికి తాళ్ళుకట్టి వీధులలో భక్తులు, అధికారులు అందరూ రథాన్ని ముందుకు లాగారు. వాహనసేవలో తిరుమల పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఈవో జె.శ్యామలరావు,అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జెఈవోలు గౌతమి, వీరబ్రహ్మం, సీవీఎస్వో శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

### అశ్వవాహనంపై మలయప్పస్వామి

బ్రహ్మోత్సవాల్లో ఎనిమిదో రోజు శుక్రవారం రాత్రి శ్రీమలయప్పస్వామి మాడవీధుల్లో అశ్వవాహనంపై విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు. అశ్వవాహనంతో శ్రీవారికి వాహన సేవలు ముగిశాయి. బ్రహ్మోత్సవాల్లో 14 వాహనాలపై శ్రీవారు దర్శనమిచ్చారు. ఈ ఉత్సవాల్లో ఆఖరి ఘట్టమైన శనివారం జరిగే చక్రస్నాన కార్యక్రమానికి శ్రీవారి పుష్కరిణి వద్ద టీటీడీ ఏర్పాట్లు చేసింది.





## విజయాల దసరా ఇది

**- తెలుగు ప్రజలకు మంత్రి లోకేష్ విజయదశమి శుభాకాంక్షలు**

అమరావతి (చైతన్యరథం): తెలుగు ప్రజలందరికీ రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రాన్ని ధ్వంసం చేసి, ప్రజల్ని హింసించిన జగనాసురుడి దుష్టపాలనను జనమే అంతమొందించారు.. వైసీపీ చెడుపై కూటమి మంచి విజయం సాధించిందన్నారు. వరద రూపంలో వచ్చిన విపత్తుపై విజయం సాధించాం. వేలాది ఉద్యోగాలు ఇచ్చే లులూ, ఫాక్స్‌కాన్, హెచ్‌సీఎల్ విస్తరణ, టీసీఎస్ తెచ్చుకున్నాం. పోలవరం సాకారం కానుంది. రైల్వేజోన్ శంకుస్థాపన జరగనుంది. విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు కేంద్రం చేయూత నందిస్తోంది. ఇన్ని మంచి విజయాలు అందించిన ఈ విజయదశమిని సంతోషంగా జరుపుకుందాం. ప్రజా సంక్షేమం- రాష్ట్ర ప్రగతే ధ్యేయంగా శ్రమిస్తున్న మంచి ప్రభుత్వానికి ప్రజల మద్దతు, దుర్గమ్మ ఆశీస్సులు లభించాలని మంత్రి లోకేష్ ఆకాంక్షించారు.

## చెడుపై జనం సాధించిన విజయానికిప్రతీక కూటమి ప్రభుత్వం

**- ప్రజలందరికీ మంత్రి అచ్చెన్న దసరా శుభాకాంక్షలు**



అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర ప్రజలకు వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడి, మత్స్య శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దసరా పండుగ..రాష్ట్ర ప్రజలను పట్టి పీడించిన వైసీపీ ప్రభుత్వంపై ప్రజలు సాధించిన విజయానికి ప్రతీక ఎన్డీయే ప్రభుత్వం అని పేర్కొన్నారు. ఎన్డీయే ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ప్రజల సంక్షేమం, రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నామన్నారు. శక్తి, సంస్కృతి, ఔన్నత్యానికి ప్రతీకగా నిలిచే దసరా పండుగను తెలుగు ప్రజలంతా సంతోషంగా జరుపుకోవాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని అమ్మవారిని కోరుకుంటున్నాను. ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న కనకదుర్గమ్మ ఆశీస్సులు అందరిపై ఉండాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆకాంక్షించారు.

## దుర్గమ్మ కరుణతో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకెళ్లాలి

**- ప్రజలకు మంత్రి భరత్ దసరా శుభాకాంక్షలు**

అమరావతి (చైతన్యరథం): అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, కుటుంబ సభ్యులతో ఆనందంగా పండుగ జరుపుకోవాలని కోరుకుంటూ రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టీజీ భరత్ దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పండుగ అన్నారు. రాష్ట్రం, కర్నూలు జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని, ప్రతి కుటుంబానికి విజయాలు లభించాలని, ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని, సుభిక్షంగా ఉండాలని మంత్రి ఆకాంక్షించారు.





## దుర్గామాత ఆశీస్సులతో అందరూ బాగుండాలి

**- రాష్ట్ర ప్రజలకు మంత్రి నారాయణ దసరా శుభాకాంక్షలు**

నెల్లూరు (చైతన్యరథం): విజయదశమి అంటే విజయానికి ప్రతిక అని... ప్రతి ఒక్కరు కష్ట సుఖాలను అధిగమించి విజయం వైపు అడుగులేసేలా ఆ దుర్గామాత ఆశీస్సులతో ముందుకు సాగాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలందరికి మంత్రి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలతో ఆనందంగా జీవించాలని అమ్మవారిని భక్తి శ్రద్ధలతో వేడుకున్నట్లు మంత్రి తెలిపారు. స్వర్ణాంధ్ర- 2047 లక్ష్యంగా రాష్ట్ర అభివృద్ధికి తన మేధోశక్తితో బాటలు వేస్తూ, ప్రభుత్వాన్ని సుపరిపాలన వైపు ముందుకు నడిపిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఆ శక్తి స్వరూపిణి ఆశీస్సులు మెండుగా ఉండాలని కోరుకుంటున్నానన్నారు.

చైతన్యరథం



# లోకేష్ లక్ష్యం..
# లక్ష కోట్ల పెట్టుబడులు!

వ్యక్తికైనా.. వ్యవస్థలోనైనా -చిన్న విజయం పెద్ద గమనానికి దారి తీస్తుంది. రాష్ట్రానికి పెట్టుబడులు సాధించడమే ప్రథమ లక్ష్యమైన తరుణంలో.. మొదటి విజయం మంత్రి లోకేష్‌కు అలాంటి ఉత్సాహాన్నే ఇచ్చుండాలి. ఆ ఉత్సాహంతోనే.. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఎన్నో ప్రఖ్యాత కంపెనీలను ఒప్పించారు. గత ప్రభుత్వపు అమర్యాదను సహించలేక రాష్ట్రంనుంచి వెళ్లిపోయిన కంపెనీలనూ.. మర్యాద పూర్వకంగా ఆహ్వానించి -పెట్టుబడులు పెట్టేందుకు మేం వస్తున్నామంటూ వాళ్లచేతే చెప్పించారు. ఇప్పుడు యువమంత్రి ఉత్సాహం రెట్టింపైంది. పెట్టుబడుల లక్ష్య సాధనలో భాగంగా ఈనెల 25నుంచి నవంబర్ 1వరకూ అమెరికాలో పర్యటించనున్నారు ఐటీ మంత్రి లోకేష్. అక్టోబర్ 29, 30 తేదీల్లో శాన్‌ఫ్రాన్సిస్కో నగరంలో జరుగనున్న - 9వ వార్షిక ఐటీ సర్వ్ సినర్జీ సదస్సులో పాల్గొని ఏపీలో ఐటీ పెట్టుబడుల ఆకర్షణకు కృషి చేయనున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో -ముఖ్యమంత్రి చంద్రబాబు ఐటీని ఓ బ్రాండ్ చేసుకుని.. హైదరాబాద్‌కు అంతర్జాతీయ ఖ్యాతినిచ్చారు. ఏపీని అంతకుమించిన ఎత్తులకు తీసుకెళ్లాలన్న తపన ఇపుడు ఐటీ మంత్రి లోకేష్‌లో కనిపిస్తోంది. సంకల్పం బలమైనదైతే.. సాధించడం అసాధ్యం కాదు.

అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఐటీ, సాఫ్ట్‌వేర్ పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్ర మానవ వనరులు, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ శరవేగంగా ప్రయత్నాలు చేస్తున్నారు. టీడీపీ- జనసేన -బిజెపి కూటమి ప్రభుత్వ హయాంలో ఈ ఐదేళ్లలోనే లక్ష కోట్ల రూపాయల పెట్టుబడుల సమీకరణ లక్ష్యంగా లోకేష్ ముందడుగు వేస్తున్నారు. ఈ ఐదేళ్ల పాలనలో 20లక్షల ఉద్యోగాల కల్పనకు యువగళం పాదయాత్రలోను, టీడీపీ ఎన్నికల మేనిఫెస్టోలోను ఇచ్చిన హామీని సఫలీకృతం చేయడంలో తన వంతు పాత్ర పోషించే దిశగా లోకేష్ అడుగులేస్తున్నారు. రాష్ట్ర రాజధాని నగరం అమరావతితోపాటు ఇటు ఉత్తరాంధ్రలో విశాఖపట్టణం, అటు రాయలసీమలో తిరుపతి కేంద్రాలుగా ఐటీ, సాఫ్ట్‌వేర్ పరిశ్రమల ఏర్పాటుకు లోకేష్ రంగం సిద్ధం చేస్తున్నారు. రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న ఐటీ, సాఫ్ట్‌వేర్ పరిశ్రమలను అప్‌గ్రేడ్ చేయడంతో పాటు నూతన కంపెనీలను ఏపీకి తీసుకొచ్చేందుకు ఆయన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. తన లక్ష్య సాధనలో భాగంగా లోకేష్ ఈనెల 25నుంచి నవంబర్ 1వరకూ అమెరికాలో పర్యటిస్తున్నారు. అక్టోబర్ 29, 30 తేదీలలో శాన్‌ఫ్రాన్సిస్కో నగరంలో జరుగనున్న "9వ వార్షిక ఐటీ సర్వ్ సినర్జీ సదస్సు"లో లోకేష్ పాల్గొని ఏపీలో ఐటీ పెట్టుబడుల ఆకర్షణకు కృషి చేయనున్నారు.

ఇప్పటికే విశాఖపట్టణంలో రెండు దఫాలుగా ఐటీ కంపెనీలతో లోకేష్ సమావేశమై అక్కడి మౌలిక వసతుల గురించి, ఇప్పటి వరకూ ఆయా కంపెనీల సక్సెస్ రేట్, భవిష్యత్ ప్రణాళికల గురించి విస్తృతంగా చర్చించారు. ఇటీవల ముంబయిలో పర్యటించిన లోకేష్ టాటా కన్సల్టెన్సీ సర్వీస్ (టీసీఎస్) సెంటర్‌ను విశాఖలో నెలకొల్పేలా ఒప్పించారు. టీసీఎస్ ద్వారా 10వేల ఉద్యోగాలు రానున్నాయి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నినాదంతో ఏపీకి ప్రఖ్యాత కంపెనీలను స్వాగతించడంలో లోకేష్ విజయం సాధిస్తున్నారనడానికి విశాఖకు టీసీఎస్ రావడం ఒక మైలురాయిగా చెప్పవచ్చు. ఐటీ, ఎలక్ట్రానిక్స్, పారిశ్రామికాభివృద్ధిలో ఏపీని దేశంలోనే నెంబర్‌వన్‌గా నిలిపేందుకు టీసీఎస్ వంటి ప్రపంచ ప్రఖ్యాత కంపెనీ పెట్టుబడి తొలి అడుగు కానుంది.

అదేవిధంగా మంత్రి నారా లోకేష్ కృషితో ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ హెచ్‌సీఎల్ ఏపీలో తమ కార్యకలాపాల విస్తరణకు సిద్ధమైంది. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో విజయవాడ సమీపంలోని గన్నవరంలో కార్యకలాపాలు ప్రారంభించిన హెచ్‌సీఎల్ ప్రస్తుతం 4,500 మందికి ఉద్యోగాలు కల్పించింది. ఇప్పుడు విస్తరణ ద్వారా మరో 5500 మందికి ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఫేజ్ 2లో నూతన కార్యాలయ భవనం నిర్మాణం చేపట్టి మరో పది వేల మందికి ఉద్యోగాలు కల్పించేందుకు హెచ్‌సీఎల్ సన్నద్ధమవుతోంది. టీడీపీ తొలి విడత ప్రభుత్వంలో టీసీఎస్‌ను నెలకొల్పిన సమయంలోనే దశలవారీగా 20 లక్షల ఉద్యోగాల కల్పనకు ఆ సంస్థ అంగీకరించింది. ప్రారంభ దశలో 4500 ఉద్యోగాలు ఇచ్చింది. ఆ తరువాత వైసీపీ హయాంలో సంస్థకు కల్పించాల్సిన మౌలిక వసతులు, ఇవ్వాల్సిన రాయితీల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో టీసీఎస్ విస్తరణకు ముందడుగు పడలేదు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే లోకేష్ చొరవతో హెచ్‌సీఎల్ విస్తరణకు వేగంగా అడుగులు పడుతున్నాయి. ఫలితంగా రెండు దశలలో 15500 ఐటీ ఉద్యోగాలు అందుబాటులోకి వస్తున్నాయి.

ఉమ్మడి ఏపీలో హైదరాబాద్ నగరంలో హైటెక్ సిటీని అప్పట్లో చంద్రబాబు నాయుడు దశల వారీగా ఏవిధంగా అభివృద్ధి చేశారో అదే మాదిరిగా అమరావతి, విశాఖపట్టణం, తిరుపతి నగరాలలో ఐటీ, సాఫ్ట్‌వేర్ కంపెనీలతో ప్రత్యేక కేంద్రాల ఏర్పాటుకు లోకేష్ కృషి చేస్తున్నారు. చంద్రబాబు నాడు నిర్మించిన హైటెక్ సిటీ ఫలించి హైదరాబాద్ నగరంలో ఇప్పుడు 1500 ఐటీ కంపెనీలు పని చేస్తున్నాయి. ప్రపంచంలోనే ఐటీ దిగ్గజ కంపెనీలుగా భావించే 30 సంస్థలు హైదరాబాద్‌లో తమ కార్యాలయాలు ఏర్పాటు చేశాయి. మైక్రోసాఫ్ట్, డెలాయిట్, ఎసెంచర్, కేప్ జెమిని, టీసీఎస్, నొవార్టిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, క్వెలింక్స్, జనరల్ ఎలక్ట్రిక్, జెన్‌పెక్, అమెజాన్, వెల్స్ ఫార్గో, ఎడిపి, హెడ్‌స్ట్రాంగ్, గూగుల్, ఒరాకిల్, సిట్రిక్ సిస్టమ్స్, సైబేజ్, థామ్సన్ రాయిటర్, బ్యాంక్ ఆఫ్ అమెరికా, సేల్స్ ఫోర్స్, డిఇ షా, కంవాల్ట్, డెల్, క్యూల్ కమ్, సిఎ టెక్నాలజీస్, సిజిఐ, కాగ్నిజెంట్, డ్రావిన్ బాక్స్, స్కైప్, హై రేడియస్ వంటి ప్రముఖ ఐటీ కంపెనీలు నేడు హైదరాబాద్ కేంద్రంగా పని చేస్తున్నాయంటే అది చంద్రబాబు ఘనతే. 9,05,715 మంది ఐటీ రంగ నిపుణులు హైదరాబాద్ కేంద్రంగా ఉపాధి పొందుతున్నారు. నాడు చంద్రబాబు ఉమ్మడి ఏపీ ముఖ్యమంత్రిగా వేసిన పునాదులు, నిర్మాణాలు, భవిష్యత్ ప్రణాళికలను ఆయన తరువాత ముఖ్యమంత్రులుగా వచ్చిన వైఎస్ రాజశేఖరరెడ్డి, కొణిజేటి రోశయ్య, నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డి, తెలంగాణ ఆవిర్భావం తరువాత పదేళ్లపాటు ముఖ్యమంత్రిగా ఉన్న కె చంద్రశేఖరరావు కొనసాగించబట్టే హైదరాబాద్ ఐటీ రంగం ఈస్థాయి ప్రగతిని సాధించింది.

ఆంధ్రప్రదేశ్ విషయానికి వచ్చేసరికి దీనికి భిన్నమైన పరిస్థితులు నెలకొన్నాయి. విభజిత ఆంధ్రప్రదేశ్ లో 2014-2019 మధ్య ఐటీ పరిశ్రమల అభివృద్ధికి అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఎంతో కృషి చేశారు. అప్పటికే విశాఖపట్టణం, విజయవాడ సమీపంలోని గన్నవరం, తిరుపతి, చిత్తూరు తదితర కేంద్రాల్లోవున్న ఐటీ కంపెనీలకు మరిన్ని సదుపాయాలు కల్పించి ఉపాధి అవకాశాలు పెంచడంతో పాటు కొత్త కంపెనీల ఏర్పాటును ప్రోత్సహించారు. కానీ వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత 2019-24 మధ్యకాలంలో అనేక ఐటీ కంపెనీలు ఏపీని వదిలి వెళ్ళిపోవడమో, ఏపీలో కార్యకలాపాలు తగ్గించుకోవడమో చేశాయి. 2019కి ముందు ఏపీలో దాదాపు ఐదువేల ఐటీ కంపెనీలు కార్యకలాపాలు నిర్వహించగా.. 2024 జనవరి 9నాటికి 2540 ఐటీ కంపెనీలు మాత్రమే మిగిలాయి. ఇప్పుడు మళ్లీ కూటమి ప్రభుత్వహయాంలో ఐటీ మంత్రి లోకేష్ కృషి ఫలితంగా పలు ఐటీ కంపెనీలు ఏపీ వైపు దృష్టి సారించడం శుభపరిణామం.



బోళ్ళ సతీష్ బాబు
మీడియా కోఆర్డినేటర్, తెలుగుదేశం పార్టీ

# లండన్‌లో కోడెల శివరామ్ పర్యటన

**- యూకే నాయకులు, కార్యకర్తల ఘనస్వాగతం**

**- ఎన్ఆర్ఐ టీడీపీ విభాగాన్ని బలోపేతానికి పిలుపు**

అమరావతి(చైతన్యరథం): లండన్‌లో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడెల శివరామ్ పర్యటనను పురస్కరించుకుని ఎన్ఆర్ఐ యూకే కార్యకర్తలు, నాయకులు మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముందుగా రతన్ టాటా మృతికి నివాళులర్పించారు. అనంతరం ఎన్టీఆర్, కోడెల శివప్రసాద్,పలనాడు వాసి లగడపాటి అంజిబాబు చిత్రపటాలకు పూలమాలలు వేసి స్మరించుకున్నారు. ఈ సందర్భంగా కోడెల శివరామ్ మాట్లాడుతూ వంద రోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వం అని ప్రజలు మెచ్చుకుంటున్నారన్నారు. ప్రగతి అజెండాగా మీ బిడ్డల భవిష్యత్తు బాగుండాలని చంద్రబాబు, లోకేష్ అహర్నిశలు కష్టపడు తున్నారని కొనియాడారు. ప్రజల్లో వారిపై అపారమైన నమ్మకం ఉండబట్టే ఘన విజయం కట్టబెట్టారని పేర్కొ న్నారు. 2019 వైసీపీ ప్రభుత్వం పాలనలోకి రాగానే స్పీకర్ పదవికి తన తండ్రి రాజీనామా అనంతరం తమ కార్యాలయంలో ఫర్నిచర్ తీసుకువెళ్లమని అధికారులకు తెలియజేసినా సమాధానం ఇవ్వలేదన్నారు. రాజకీయ కక్షతోనే 40 ఏళ్ల సుదీర్ఘ ప్రజాసేవలో ఉన్న రూపాయి డాక్టర్‌గా సేవలందించిన తన తండ్రిపై కేసులు పెట్టి మానసికంగా హిం సించి వైసీపీ సర్కారు ఏ విధంగా హత్య చేసింది మీ అందరికీ తెలుసు. భగవంతుడు అనే వాడు ఎప్పుడూ చూస్తూనే ఉంటాడు. ధర్మం ఎప్పుడూ అధర్మంపై విజయం సాధిస్తూనే ఉంటుంది. ఈ రోజు జగన్‌ను చూస్తే రూ.30 కోట్లు విలువ చేసే ప్రభుత్వ సొమ్ము ఇంటిలో పెట్టుకున్నాడు. ఆనాడు తన తండ్రిపై మోపిన నిందలు తప్పుడు నిందలు అనే కనీసం పాప భీతి కూడా లేకుండా బతుకున్నాడు. ప్రజాస్వామ్యంలో విలువలతో కూడిన రాజకీయాలు చేస్తే మనల్ని చిరకాలం గుర్తించుకునే అభిమానులు ఎప్పుడూ ఉంటారని పేర్కొన్నారు. అనంతరం కార్యక్రమం విజయవంతం కావడానికి కృషిచేసిన వారందరికీ ప్రత్యేక అభినం దనలు తెలుపుతూ భవిష్యత్‌లో ఎన్ఆర్ఐ తెలుగుదేశం పార్టీ విభాగాన్ని మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత మీపై ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూకే ఎన్ఆర్ఐ టీడీపీ నాయకులు లగడపాటి శ్రీనివాసరావు, కోగంటి రామకోటయ్య దంపతులు, యువ నాయకులు రాజా, ఎన్ఆర్ఐ యూకే టీడీపీ సీనియర్ నాయకులు గుంటుపల్లి జయకు మార్, గోగినేని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



